SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 18 | సంచిక: 348 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |


## తదుపరి తరం సంస్కరణలు అవసరం

అందుకే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం



- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి
- గతంలో చాక్లెట్లపై 21 శాతం పన్నులు
- ఇవన్నీ తగ్గించుకోగలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు

03

కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు.



03

## ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

గ్రానైట్ వ్యాపారులతో కేంద్ర మంత్రి బండి సంజయ్





### అన్నదాతలూ.. అధైర్య పడకండి

# ఆదుకుంటాం

## పంటనష్టంపై వివరాలు సేకరించండి

- అధికారులకు సీఎం ఆదేశాలు
- కామారెడ్డి జిల్లాలో పర్యటన
- రైతులతో మాట్లాడిన సీఎం
- వరద నష్టాలపై స్థానికులతో చర్చ
- బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం

**కామారెడ్డి, సెప్టెంబర్ 4:** వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని రేవంత్‌రెడ్డి అభినందించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి

మిగతా 2 లో





## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షణ సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌కు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల వినతి

2

## ఉత్తమ టీచర్లు, లెక్చరర్ల ఎంపిక

జాబితా విడుదల చేసిన ప్రభుత్వం 3

## విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- కామారెడ్డిలో సీఎం రేవంత్ సమీక్ష

2

## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

- ముంబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు

03



## ముగ్గురు పిల్లలను చంపి ఆత్మహత్య



.. వివరాలు 2లో

- కుటుంబ కలహాలే కారణం
- నాగర్ కర్నూల్ జిల్లాలో విషాదం

## రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ

### ఒక్కో కుటుంబానికి 25 లక్షల ఉచిత బీమా

### 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

- ఆయుష్మాన్ భారత్, ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా అమలు
- 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు
- పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు
- కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు



**అమరావతి:** ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర పడింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది.

మిగతా 5 లో



## సుప్రీంలో పిన్నెల్లి సోదరులకు ఊరట

అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ 5

## డ్రగ్స్ మాఫియాపై సర్కార్ యుద్ధం

- హోంమంత్రి అనిత అధ్యక్షతన ఉపసంఘం భేటీ
- హాజరైన లోకేశ్, కొల్లు, తదితర మంత్రులు
- డీజీపీ, ఈగల్ బృందం సభ్యులు హాజరు

5



## 'గే' యాప్‌లో డ్రగ్స్ విక్రయం

- డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్
- భారీగా డ్రగ్స్ పట్టివేత



.. వివరాలు 2లో



# ముగ్గురు పిల్లలను చంపి తానూ ఆత్మహత్య

## ఈ దారుణానికి కుటుంబ కలహాలే కారణం

## నాగర్‌కర్నూల్‌జిల్లాలో విషాదం

**నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 4:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్యతో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉదయం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# 'గే' యాప్‌లో డ్రగ్స్ అమ్మకాలు

## డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్



**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు.. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్ అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కస్టమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు. ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ సప్లై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు- పోలీస్, కస్టమ్స్, ఎక్సైజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ-ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణవ-ువుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# ఏసీబీ వలలో మహిళా అధికారి

## 20వేల లంచం తీసుకుంటూ పట్టివేత



**నల్లగొండ, సెప్టెంబరు 4:** రూ.20 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు వీలుగా అనుమతిచ్చేందుకు ఆమె లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. నగదును రికవరీ చేసుకున్న పోలీసులు, ఆమెపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆమె నివాసంలో కూడా సోదాలు చేపట్టారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పనికోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ-లో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

# అన్నదాతలను ఆదుకుంటాం..


మొదటి పేజీ తరువాయి



బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు- చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- విపత్తుల అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టం నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్ర సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో సీఎం రేవంత్ సమీక్ష



**కామారెడ్డి, సెప్టెంబరు 4:** వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు-చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం

- స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణం
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, సెప్టెంబర్ 4:** ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులో పంపిణీ, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ప్రావిణ్య, జహీరాబాద్, మెదక్ ఎంపీలు సురేష్ షెట్కార్, రఘునందన్ రావు, సంగారెడ్డి, ఖేడ్‌ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పేదలకు రుణ సహాయం బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ అందించడం సహాయక సంఘాల మహిళలకువడ్డీ లేని రుణాలతో పేదలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక కుటుంబానికి నూతన రేషన్ కార్డు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వైద్య సేవల మెరుగు కోసం సంగారెడ్డిలో వైద్య కళాశాల స్థాపన 500 పడకల కొత్త ఆసుపత్రి శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేదలకు ఇందిరమ్మ గృహ కేటాయింపులు కూడా త్వరలో వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. 213మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినట్లు వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. రేషన్ కార్డులో పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

- భయపడుతూ ఎన్నాళ్లు వ్యాపారం చేస్తారు?
- మీ వ్యాపారాలకు రాజకీయాలను వాడుకుంటారు
- వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా
- సమాజానికి పనికొచ్చే సేవ చేయరా?
- నాపై నిందలేసినా ఖండించరా?
- స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితి తెస్తా
- గ్రానైట్ వ్యాపారులతో కేంద్ర మంత్రి బండి
- ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్



**కరీంనగర్, సెప్టెంబర్4:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుంచి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదన్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ "మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు." అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. "ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు రూ.700 కోట్లు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్‌కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు."అని వ్యాఖ్యానించారు. ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లికార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడికి వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి "గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ.300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని, అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

## విగ్రహాలను త్వరగా నిమజ్జనానికి తరలించండి

ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. శుక్రవారం ఉదయం నుంచి గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్ఫూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టరు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అధికారుల దృష్టికి తేవాలే తప్ప, దయచేసి తప్పుడు సమాచారం ఎవరూ నమ్మవద్దని కోరారు. ఆయన వెంట మాజీ మేయర్ సునీల్ రావు, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.



## మంత్రి పొన్నం క్యాంపు ఆఫీస్ ముట్టడి

**యూరియా దొరకకపోవడంతో రైతుల ఆందోళన**

**సిద్దిపేట, సెప్టెంబర్ 4:** రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సరఫరాపై ప్రభుత్వం చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు.. కుస్తీలు పడుతున్నారు. అయినా యూరియ లభించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా కొరత తీర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు మధ్య తోపులాట చోటు- చేసుకుంది. క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## నేడు రేషన్ దుకాణాల బంద్

**రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు**

**హైదరాబాద్,సెప్టెంబరు 4 :** తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమిషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గత ఐదు నెలలుగా కమిషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

**హైదరాబాద్,సెప్టెంబరు 4 :** నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు -టె-ట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో -టె-ట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో -టె-ట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

## ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**హైదరాబాద్,సెప్టెంబరు4:** ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.



ఖైరతాబాద్ మహాగణపతి వద్ద మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు కే కేశవ రావు





## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

**ముంబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు**

**హైదరాబాద్, సెప్టెంబరు 4:** ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కై-వసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం ముంబయిలో వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూ-టె-క్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ టీచర్లు, లెక్చరర్ల ఎంపిక

**జాబితా విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, సెప్టెంబరు 4:** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన 60 మంది అధ్యాపకులకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నలుగురు, కాకతీయ యూనివర్సిటీ-, శాతవాహన వర్సిటీ-, పాలమూరు వర్సిటీ-, మహాత్మాగాంధీ వర్సిటీ-, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ-, డా.బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీ-ల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడి చొప్పున అవార్డులకు ఎంపికయ్యారు. వీరితోపాటు- రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ-లు, అనుబంధ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులు ఉన్నారు. ఈ మేరకు అవార్డులకు ఎంపికైనవారి జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. మరోవైపు పాఠశాల విద్యాశాఖకు సంబంధించి 49 మందిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో జీహెచ్‌ఎమ్/ప్రిన్సిపాల్‌లు 10 మంది, స్కూల్ అసిస్టెంట్లు-, పీడీలు, ఎల్ఎఫ్ఎల్‌లు 21 మంది, ఎస్‌జీటీ-, పీఈటీ-, లాంగ్వేజ్ పండిట్‌లు, టీజీటీ-లు 12 మంది, ఎయిడెడ్ స్కూల్ టీ-చర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ టీచర్లు ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ నుంచి ఒకరు ఉన్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

**తక్షణ సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి**

**దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌కు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు వినతి**



న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 : ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్‌షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

## సంపాదకీయం




# జీఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ!

జీఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్దంగా ఉండాలి. భారతదేశంలో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జీఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్‌ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ- మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జీఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జీఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం

- జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4:** కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోడీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్య్రం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్‌టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోడీ పిలుపునిచ్చారు.

# టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

## ట్రంప్‌కు శశిథరూర్ సలహా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:** ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# మంత్రి పెమ్మసానితో తమ్మల భేటీ

## రఘునాథపాలెం డ్రైనేజీకి నిధులకు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,సెప్టెంబరు4:** న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసానితో భేటీ అయ్యారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజ్ నిర్మాణం కోసం 110 కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృది శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో గురువారం భేటీ అయ్యారు. రఘునాథపాలెం మండలం తండాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాను. నిధులు మంజూరులో చొరవ తీసుకోవాలని పెమ్మసాని ని కోరాను 110 కోట్ల రూపాయలు డ్రైనేజ్ నిర్మాణం కోసం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఒకటికి మించి ఓటరు కార్డులు ఉంటే నేరం

## అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి

## లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4:** ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# మైహోం భూజాలో గణేశ్ లడ్డూ రూ.51లక్షలు

## కోకాపేట పాలోమి అవంతెలో రూ. 8.5లక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షలకు దక్కించుకున్నారు. లక్షల్లో వేలంపాటలు పాడుతున్నారు. కోకాపేట పౌలొమి అవంతెలో వినూత్నంగా రెండు లడ్డూలు, రెండు పంచలకు వేలంపాట పాడారు. పెద్దలడ్డూ ధర 8,50 లక్షలు పలకగా విక్రమ్ అనే స్థానిక నివాసి కొన్నాడు. వేలంలో పాల్గొని అతను లడ్డూను దక్కించుకున్నాడు. ఇక చిన్నలడ్డును 3 లక్షలకు ఇతరులు దక్కించుకున్నారు. వర్టెక్స్ పనాచీ కమ్యూనిటీలో లడ్డూ 3లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. ఆయా కమ్యూనిటీల్లో ఇదో సెంటిమెంట్‌గా మారింది. గణపతి లడ్డూ దక్కితే పట్టిందల్లా బంగారం అన్న నమ్మకం ఏర్పడింది. ఇకపోతే గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు- రికార్డు ధర పలికిన విషయం విదితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ- వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.

# వెలిచాలను వెలివేయండి

## దళిత సంఘాల జెఎసి డిమాండ్

**కరీంనగర్,సెప్టెంబరు 4 :** జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. మానకొండూరు నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల జేఏసీ, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసిన రాజేందర్ రావు, ఎస్సీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడని పలువురు నేతలు ఆరోపించారు. జిల్లాలో జరిగే కాంగ్రెస్ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫొటోలు ఫ్లెక్సీలలో ముద్రించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ సంఘాలు తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపాయి. కాంగ్రెస్ నేత రాజేందర్ రావు ఫ్లెక్సీని తగలబెట్టేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, వెంటనే వెలిశాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని ఎస్సీ దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

# రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ

మొదటి పేజీ తరువాయి



తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారని డిప్యూడీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా తెలిపారు. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు. ఎరువులకు ఇబ్బంది లేకున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని మంత్రులపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. ఇక నుంచి ఇలాంటి దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన మంత్రులను హెచ్చరించారు. సోషల్ విరీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై కేబినెట్ సమావేశంలో చర్చించారు.

## సుగాలి ప్రీతి కేసు సీబీఐకి అప్పగింత

### కేబినేట్‌లో వెల్లడించిన సీఎం చంద్రబాబు

**అమరావతి :** సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు డిప్యూడీ సీఎం పవన్ కళ్యాణ్. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు . ఎరువులకు ఇబ్బంది లేకున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని సీఎం చంద్రబాబు.. మంత్రలపై అసహనం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఇలాంటి దుష్ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన మంత్రులను హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ- ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు.

## విపక్ష విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలి

**అమరావతి :** ప్రభుత్వంపైనా, ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఎలాంటి విమర్శలు వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం రాజకీయ అంశాలపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ.. ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు. అలాగే యూరియా విషయంలో కూడా మంత్రులు సకాలంలో స్పందించి వైకాపా దుశ్చర్యలను ఖండించాలన్నారు. వైకాపా విమర్శలకు దీటుగా స్పందించాలన్నారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో స్పందించకపోవడం వల్లే నేతలు నింద పడాల్సి వస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. అరుణ.. రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

## జీఎస్టీ సంస్కరణలతో పేదలకు ఊరట

### మీడియాతో బీజేపీ అధ్యక్షుడు మాధవ్



**మచిలీపట్నం :** నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో దేశవ్యాప్తంగా ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళుతుందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్య తరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. దీని వల్ల చిరు వ్యాపారులు, రైతులకు ఎంతో ఊరట లభించనుందని చెప్పారు. బందరులో తొలి జనసంఘ్ సమావేశం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మచిలీపట్నం బిజేపీ బలంగా ఉన్న ప్రాంతమని.. అందువల్ల మనం శక్తి ప్రదర్శించే సమయం ఆసన్నమైందన్నారు. విదేశీ కూల్ డ్రింక్స్ బహిష్కరించి.. బందరు బాదం మిల్క్ తాగాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా స్వదేశీ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ప్రజలను ఆయన అప్రమత్తం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకుంటు-ందని.. ఆందోళ చెందవద్దంటూ వారికి ఆయన హామీ ఇచ్చారు. అలాగే మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ వస్తువుల మార్కెటింగ్‌కు ఈ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాజమండ్రిలో మాట్లాడుతూ..జీఎస్టీ తగ్గించటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రూ. 48 వేల కోట్ల బారం పడుతుందన్నారు. యూరియా సరఫరాపై వైసీపీ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు ఉంటే తాము వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. యూరియా అంశంలో వైసీపీ నేతలు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను కలిసేందుకు వీఐపీ పాసులు జారీ చేసే దుస్థితికి ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ దిగజారారంటూ వ్యంగ్యంగా అన్నారు. ప్రదాని మోదీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

## డీఎస్సీలో 16వేలకు పైగా పోస్టుల భర్తీ

### మంత్రులకు అల్పాహార విందులో లోకేశ్

### జిల్లాలో వైకాపా విమర్శలను తిప్పికొట్టాలని పిలుపు

**అమరావతి :** డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని అల్పాహార విందు సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజక వర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను దీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటు-న్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీ-లో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు-సమాచారం.ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటు-ంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు.అలాగే ఈ సమావేశంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి లోకేష్, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజాసంక్షేమం కోసం వారు విశేష కృషి చేశారని కొనియాడారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని ప్రశంసిచారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న పాత్రుడు సొంతమని కీర్తించారు. అయ్యన్న పాత్రుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నారా లోకేష్, మంత్రులు పేర్కొన్నారు.




## డ్రగ్స్‌పై యుద్ధం

**అమరావతి:** రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. స్మగ్లర్ల నెట్ వర్క్‌పై ఉక్కుపాదం మోపడంతో పాటు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మాదకద్రవ్యాల వినియోగం, సరఫరాను అరికట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలకు ఉపక్రమించింది. ఉండవల్లిలో గురువారం హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు నారా లోకేశ్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఈగల్ బృందం సభ్యులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడికి ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గంజాయి సాగును అరికట్టేందుకు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఉపసంఘం సూచించింది. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో సాగవుతున్న గంజాయిని గుర్తించేందుకు డ్రోన్లు, శాటిలైట్ చిత్రాలను ఉపయోగించాలని స్పష్టం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ఈ చిత్రాలను విశ్లేషించి, సాగు జరుగుతున్న ప్రాంతాలను కచ్చితంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని సరిహద్దుల్లో రవాణాను పూర్తిగా నిరోధించాలని పేర్కొంది. మాదకద్రవ్యాల నియంత్రణలో సమాచార విశ్లేషణ అత్యంత కీలకమని ఉపసంఘం అభిప్రాయపడింది. క్షేత్రస్థాయి సమాచారం, కేసుల పురోగతి, నిఘా వర్గాల నివేదికలు, డ్రోన్ చిత్రాల విశ్లేషణ వంటి అన్ని అంశాలను ఒకేచోట పర్యవేక్షించేందుకు ఆర్టీజీఎస్ ద్వారా ఒక ప్రత్యేక డ్యాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించింది. హాట్ స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో ప్రజల నుంచి సమాచారం సేకరించి, కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. యువతను డ్రగ్స్ బారి నుంచి కాపాడేందుకు విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఉపసంఘం ఆదేశించింది. ప్రతి నెలా ఒక శనివారం 'ఈగల్ క్లబ్స్' ద్వారా గంజాయి దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించాలని తెలిపింది. మరోవైపు, అమాయక గిరిజనులను గంజాయి సాగుకు పావులుగా వాడుకుంటున్నారని, ఐటీడీఏల ద్వారా వారికి అవగాహన కల్పించాలని సూచించింది. డ్రగ్స్ కు బానిసలైన వారిని బయటకు తీసుకువచ్చేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి-అడిక్షన్ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని, దీనికోసం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించింది. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చూడాలని, చార్జిషీట్లను సకాలంలో దాఖలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులకు దిశానిర్దేశం చేసింది.

## ఢిల్లీకి వెళ్లిన మంత్రి లోకేశ్

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి హస్తినబాట పట్టనున్నారు.. శుక్రవారం రోజు ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కానున్నారు మంత్రి లోకేష్.. యోగాంధ్ర నిర్వహణపై ప్రధానికి వివరించనున్నారు.. యోగాంధ్ర పై తయారు చేసిన బుక్‌ను ఈ సందర్భంగా ప్రధాని మోడీకి అందజేయనున్నారు. మంత్రి నారా లోకేష్.. రాష్ట్రంలోని తాజా రాజకీయాలపై కూడా చర్చించే అవకాశం ఉందంటున్నారు.. గతంలో ప్రధాని మోడీ పిలుపు మేరకు కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి.. ప్రధాని మోడీతో లోకేష్ భేటీ- అయిన విషయం విదితమే.. ఇక పలు సందర్భాల్లో కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి నారా లోకేష్.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన బిల్లులోని అంశాలపై చర్చించిన విషయం తెలిసిందే..ఇక ప్రధాని మోడీతో సమావేశం తర్వాత.. అదేరోజు తిరిగి రాష్ట్రానికి రాబోతున్నారు. అమరావతిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నారు.. మరోవైపు, కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు అల్పాహార విందు ఇచ్చారు మంత్రి లోకేష్.. ఈ సందర్భంగా మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు.. డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని తెలిపారు.. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని దుయ్యబట్టారు.. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటు-ందని మంత్రులు అభిప్రాయపడినట్టుగా తెలుస్తోంది..

## సుప్రీంలో పిన్నెల్లి సోదరులకు ఊరట



**న్యూఢిల్లీ :** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలకు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలుగుదేశం పార్టీ నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావుల హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీ-సులు జారీచేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది. అంతవరకూ వారిని అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ కల్పించింది.

## నరనరాన విషం నింపుకునన్న జగన్



**అమరావతి :** జగన్ ఒంటి నిండా విద్వేషమే.. నరనరాన విషమే.. అణువణువూ అహంకారమే' అని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రైతులకు యూరియా దొరకడం లేదని విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.. ఆడ బిడ్డలకు రక్షణ లేదంటున్నారని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌దని దుయ్యబట్టారు. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యల్లో ఏపీ రెండో స్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే తనను ప్రతిపక్షనేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్ ఉన్నారని ఎద్దేవా చేశారు. నీ వైఖరి మార్చుకోవాలంటూ వైఎస్ జగన్‌కు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో మిగిలిపోతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు టీ-డీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు నాయుడిని చూసి తన వైఖరి మార్చుకోవాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హితవు పలికారు.

# ఘోర రోడ్డు ప్రమాదం-ముగ్గురు మృతి

**బాన్సువాడ సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):**తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. మహారాష్ట్రలోని పాలజ్ గణేష్ మందిరం నుంచి తిరిగి వస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.ప్రమాదంలో చేకూరి బుల్లి రాజు (50), భార్య సునీత (45), వాణి (38) ప్రాణాలు కోల్పోయారు. లిగున్నం చంద్రశేఖర్ (35), నీలిమ (45)లిలకు తీవ్ర గాయాలు కాగా, వారిని నిజామాబాద్, బైంసా ఆసుపత్రులకు తరలించారు.వర్ని మండలం హుమ్నాపూర్, బోధన్ మండలం బెల్లాల్ గ్రామాలకు చెందిన ఈ కుటుంబ సభ్యులు ఈ ప్రమాదంలో మృతిచెందడం గ్రామాల మీద విషాదాన్ని నింపింది.

# అంబర్‌పేట్‌లో మహాగణపతి దర్శనం



**అంబర్పేట్, సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):**న్యూ పటేల్ నగర్ అంబర్‌పేట్‌లోని స్ఫూర్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహాగణపతిని అంబర్‌పేట్ కార్పొరేటర్ విజయ్‌కుమార్ గురువారం ప్రత్యేకంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్‌ను ఆహ్వానించి, మహాగణపతి ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రద్ధతో మహాగణపతిని ప్రతిష్టించి భక్తిపూర్వకంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాలు మరింత వైభవంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# 6న మద్యం దుకాణాలు, బార్లు రెస్టారెంట్లు బంద్ : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, సెప్టెంబర్ 4 : ( సమయం న్యూస్ ):** ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో శనివారం మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6, ఉదయం 6.00 గంటల నుండి సెప్టెంబర్ 7, ఉదయం 6.00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ , రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పట్టుబడ్డ 12 వాహనాలకు 9న వేలం

● ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి

**ఖమ్మం, సెప్టెంబర్4: ( సమయం న్యూస్ )** వివిధ కేసులలో పట్టుబడిన 12 వాహనాలను ఈ నెల 9న ఉదయం 11.00 గంటలకు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలం వేయు వాహనాలు బజాజ్ ఆటో, హెూండా యాక్టివా, హెూండా సిబి ట్విస్టర్, హీరో హెూండా ప్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్, హెూండా షైన్, హెూండా డిఐఓ, టివిఎస్ జూపిటర్, హీరో స్ప్లెండర్ ప్లస్, రాయల్ ఎన్ ఫీల్డ్, హీరో స్ప్లెండర్ ప్రో, బజాజ్ ఆర్ఈ సిఎన్జి ఆటో లు రోడ్డు వర్తి కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు.వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు నిర్ణీత 25 శాతం ఈఎండి ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో మధ్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయం-1లో సంప్రదించాలని డిప్యూటీ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రాచలంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 4: ( సమయం న్యూస్ ) :** భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు.నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని ఆయన హెచ్చరించారు.



**కొడంగల్సెప్టెంబర్,04(సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని కూరగాయ మార్కెట్ లో వెలసిన గణనాధుడికి పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆర్.మధుసూదన్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పనులు సాగడంలేదు..బిల్లులు చెల్లించడంలేదు

● ఖమ్మం లో పాలన స్తంభించిపోయింది..
● బీఆర్ఎస్ ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ షేక్.మగ్బుల్
● (సమయం ఇంటర్వ్యూలో..)



**ఖమ్మం, సెప్టెంబర్ 4 : (సమయం న్యూస్)** ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఖమ్మం నగరంలో ఎలాంటి అభివృద్ధి పనులు సాగడంలేదు, కాంట్రాక్ట్ పనులు చేసిన వారికి కూడా బిల్లులు చెల్లించడం లేదని బీఆర్ఎస్ ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటి ఫ్లోర్ లీడర్, 23వ డివిజన్ కార్పోరేటర్ షేక్.మగ్బుల్ ఆరోపించారు. సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యండి.షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. పలు విషయాలపై మాట్లాడారు. తమ గత ప్రభుత్వం సమయంలో అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంతోపాటు వేగంగా పనులు జరిగాయని తెలిపారు. ఆనాడే ఖమ్మం నగరంలో అనేక డివిజన్లలో పార్కులు, వాకింగ్ ట్రాకులు, చిల్డ్రన్ పార్కులు, జిమ్ లను, కమ్యూనిటీ హాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఇదే కాకుండా ప్రతీ డివిజన్ లో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం కూడా కొనసాగించామని అన్నారు. పార్టీలకు అతీతం గా విపక్ష కార్పొరేటర్లకు సైతం అధికార కార్పొరేటర్ లతో సమానం గా నిధులు కేటాయించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గత ప్రభుత్వ హయాంలో 70 లక్షల వ్యయంతో శంకుస్థాపన జరిగిన అనేక పనులను రద్దు చేశారని విమర్శించారు. ఇదే సమయంలో కొనసాగుతూ వస్తున్న పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించడంలేదనే కారణంతో కాంట్రాక్టర్లు ఆయా పనులను నిలిపివేశారని పేర్కొన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేయర్ నీరజ ప్రతిపక్షంగా ఉన్న తమ పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. డివిజన్ లలో పర్యటిస్తున్న సందర్భంగా పాటించాల్సిన ప్రోటోకాల్ ను పాటించడంలేదని, ఆయా డివిజన్ల కార్పోరేటర్లను సంప్రదించడంలేదని, వాళ్లే ఇందిరమ్మ ఇళ్లకు సంబంధిచిన పత్రాలను, కొత్త రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసేసుకుంటున్నారని ఆరోపించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 'ఆపద మిత్ర' పథకం కింద శిక్షణ ఇచ్చి, అభ్యర్థులను ఎంపిక చేసుకుని కూడా వారికి విధులు కేటాయించకపోవడాన్ని ప్రశ్నించారు. పారిశుధ్య సిబ్బంది కొన్నిచోట్ల తక్కువగా, మరికొన్ని చోట్ల అధిక సంఖ్యలో ఉ ండడం మూలానా పారిశుధ్య పనులు అపసవ్యంగా జరుగుతున్నాయని విమర్శించారు. వీటన్నిటిని సరిదిద్దాలని , ప్రోటోకాల్ పాటించాలి అని డిమాండ్ చేశారు.

# పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,సెప్టెంబర్4:( సమయం న్యూస్ )** ఇందిరా మహిళ డైరీ లబ్దిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గం లో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు.

పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉ న్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదా రులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించి డాక్యుమెం టేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు.

పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు.

పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, మధిర తహసీల్దారు మండల రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపీడివోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ సాగర్ లోకి కాలేశ్వరం జలాలు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 4 :** గురువారం రోజు మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ జలాశయం వద్ద గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో రైతులతో కలిసి కాలేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించి ఇదిగో కాలేశ్వరం ఇదిగో కొండపోచమ్మ సాగర్ లో కాలేశ్వరం జలాలు అని ర్యాలీ తీసి ఇదిగో కాలేశ్వరం జనాలకు సాక్ష్యమని, ఇదిగో కాలేశ్వరం సజీవంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి తెలిపారు

కాలేశ్వరం కృంగిపోతే, కాలేశ్వరం కూలిపోతే ఈరోజు కొండపోచమ్మ సాగర్లోకి , మల్లన్న సాగర్ లోకి రంగనాయక సాగర్లోకి, మిడ్ మానేర్ అన్నపూర్ణ ఎల్లంపల్లిలోకి పంపులు దూకుతున్నాయని గోదావరి జలాలు వస్తున్నాయని తెలిపారు . వస్తున్న ఈ నీళ్లు ఎక్కడివి అని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర వైస్ ఎంపీపీల ఫోరం ప్రెసిడెంట్ దేవి రవీందర్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, మర్కు క్ మండల పార్టీ అధ్యక్షు కరుణాకర్ రెడ్డి, బెండే మధు, నవాజ్ మీరా, పాండు గౌడ్, రాగల సుగుణ దుర్గయ్య,లతా రమేష్ గౌడ్, జెడ్పిటిసిలు పంగ మల్లేశం, అర్జున్ గౌడ్, మెదక్ డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, జేజేల వెంకటేశం గౌడ్ యూత్ వింగ్ నాయకుడు జుబేర్ భాష, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, , వైస్ ఎంపీపీ బాల్రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు పిఎసిఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లుడైరెక్టర్లు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు



**బొంరస్ పేట మండలంసెప్టెంబర్,04,(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంబొంరాస్ పేట్ మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని అనేక అభివృద్ధి పనులతో పాటు వివిధ సమస్యలపై వారు చర్చించారు.

మండలానికి అగ్రికల్చర్ యూనివర్సిటీ మంజూరు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ ఏఎంసి చైర్మన్ వెంకటరాములు గౌడ్,మల్లేశం,ఎంపీడీఓ వెంకన్న గౌడ్, ఎం పి ఓ రవి నాయక్ తదితరులు ఉన్నారు.

# అవినీతిపరులను తెలిసిన
# పార్టీలోఎలా కొనసాగనిస్తారు?

- బలహీన వర్గాల నాయకులకు ఒక న్యాయం,
- సొంత నాయకులకు ఒక న్యాయమా?
- బిఆర్ఎస్ అధిష్టానంపై కొల్కూరి నరసింహారెడ్డి ధ్వజం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 4 (సమయం)** :హరీష్ రావు,సంతోష్ రావు లు అవినీతిపరులని తెలిసిన బిఆర్ఎస్ పార్టీలో ఎలా కొనసాగనిస్తారని పటాన్ చెరువు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి ధ్వజమెత్తారు.పటాన్‌చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ, గతంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఉప ముఖ్యమంత్రి డా. టి.రాజయ్యపై అవినీతి ఆరోపణలు వచ్చాయంటూ కేసీఆర్ వారిని పదవుల నుంచి తొలగించారని, అయితే అదే ఆరోపణలు ఇప్పుడు ఎమ్మెల్సీ కవిత హరీష్‌రావు, జోగినపల్లి సంతోష్‌లపై చేస్తే కేసీఆర్ మౌనం ఎందుకని ప్రశ్నించారు.కవిత చెప్పిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఎన్నికల్లో కోట్లాది రూపాయల ఖర్చు ఆరోపణలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, నేరెళ్లలో దళితులపై జరిగిన దాడులపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ తక్షణమే కేసు నమోదు చేయాలని కోరారు. అవినీతి మునిగిన బీఆర్ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే హక్కు లేదని నర్సింహారెడ్డి తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ సార్ హుడా కాలనీ.
## మంజీరా పైపులైన్ రోడ్డు మరమ్మత్తులు చేస్తారా.!



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 4 సమయం న్యూస్.:** గత 10 సంవత్సరాల నుండి మంజీరా పైపులైన్ రోడ్డు, కూడా కాలనీ అంతర్గత రోడ్లు గుంతల మాయంగా ఏర్పడిన నేటి వరకు చందానగర్ కార్పొరేటర్ పట్టించుకోవడంలేదని సర్వత్ర ఆరోపణలు వస్తున్నాయి, నామ్ కే వాస్తే బయట చూడటానికి మాత్రమే సీసీ రోడ్లు వేశారని. నాసిరకం పనులు చేపట్టడంతో గత నెల రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు గుంతల మాయమై వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఎమ్మెల్యే,కార్పొరేటర్లు, సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి, వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో పాటు పాలకులు స్పందించి రోడ్లను పక్కా మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నారు

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం



**బాన్సువాడ ,సెప్టెంబర్ 4 (సమయం న్యూస్):** సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయుల విలువ గొప్పదిఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల విలువ, వారి మార్గదర్శకత్వం గురించి మాట్లాడుతూ తమ గురువులను ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి, బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రేమాభిమానాలతో ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రధానోపాధ్యాయురాలు లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, తేజస్విని, సౌభాగ్య, సునీత, సవిత, సుష్మా, మౌనిక పాల్గొన్నారు

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్



**నిజామాబాద్, సెప్టెంబర్ 04( సమయం న్యూస్).** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. కాగా, హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పశు సంపద కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఏకమొత్తంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ పథకం కింద వచ్చే దరఖాస్తులను విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో లకు పంపించాలని తహసీల్దార్లకు సూచించారు. కాగా, గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారు నియామక పత్రాల కోసం ప్రత్యేక బస్సులలో సకాలంలో హైదరాబాద్ హైటెక్స్ చేరుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జై బోలో గణేష్ మహరాజ్ కి.జై.
## అన్నం పరబ్రహ్మ స్వరూపం... ప్రసాదం సర్వ పాప నివారణం



- జరిపేటి జైపాల్

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 4 సమయం న్యూస్, :** చందానగర్ పరిసర ప్రాంతాలలోని వినాయక మండపాలను గురువారం తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్ జైపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పూజలు నిర్వహించి అన్నం పర బ్రహ్మ స్వరూపంగా భావించాలని. దైవ ప్రసాదం తింటే గణపతికి మొక్కుకున్నారు, స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేశారు, అనంతరం ఆయన భక్తులకు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్ర. ఆలీ. పృధ్వీరాజ్ రెడ్డి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## చేయూత పెన్షన్ దారుల సభను విజయవంతం చేయండి.



**రాయపోల్,సెప్టెంబర్4:** నేడు దుబ్బాక నియోజకవర్గంలో జరిగే చేయూత పెన్షన్ దారుల సభను విజయవంతం చేయాలని ఎమ్మెస్పి (మహాజన సోషలిస్టు పార్టీ) రాష్ట్ర నాయకులు మైసరాములు మాదిగ అన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని అనాజీపూర్ గ్రామంలో అన్నిరకాల పెన్షన్ దారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాకలో వికలాంగులు,చేయూత పెన్షన్ దారుల మహాసభ జరగనుందన్నారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకూ, మిగతా చేయూత పెన్షన్లు రూ.4 వేలకూ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ దారులకు రూ.4 వేలు ఇస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలో మాత్రం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని,పెన్షన్ దారులు మోసపోయారని విమర్శించారు.నేడు దుబ్బాక లో జరిగే మహాసభకు చేయూత పెన్షన్ దారులు,వికలాంగులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి,నాయకులు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఛాంపియన్స్ తమిళనాడు



**హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, సెప్టెంబర్ 4:** హార్ట్‌ఫుల్‌నెస్ గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా జరుగుతున్న యోనెక్స్ సన్‌రైజ్ 79వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్స్ - 2025లో తెలుగు రాష్ట్రాలు మెరిశాయి. అందులో భాగంగాతమిళనాడు ఆటగాళ్లు సీనియర్స్ పురుషుల విభాగంలో విజేతలుగా నిలిచారు. జూనియర్స్ బాలికలు రన్నరప్, బాలురు మూడో స్థానం సాధించారు. సీనియర్స్ మహిళల విభాగంలో మూడో స్థానం దక్కించుకున్నారు. కేరళ ఆటగాళ్లు జూనియర్స్ బాలురు, బాలికల విభాగాల్లో మూడో స్థానాలు సంపాదించారు.టీమ్ ఈవెంట్లతో ముగిసిన ఈ పోటీలు, సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు జరిగే ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్తో మరింత రసవత్తరంగా కొనసాగనున్నాయి. గెలిచిన క్రీడాకారులకు నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ వారికి బహుమతులను అందజేశారు.

## ఘనంగా మహాగణపతి లడ్డు వేలం



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 4,(సమయం) :** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లడ్డుల వేలంపాటను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ యూత్ గణపతి ఉత్సవాల నిర్వాహకులు నిర్వహించిన వేలం పాటలు మొదటి లడ్డును బసెట్టి గారి వేణుగోపాల్ 86 వేలకు కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డును బసెట్టి గారి ధనరాజ్ 67 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బసెట్టి గారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల గణపతి ప్రసాదమైన లడ్డును దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం లడ్డు ప్రసాదాన్ని తీసుకోవడం జరుగుతుందని, ఈ సంవత్సరం కూడాలడ్డూ ప్రసాదాన్ని తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ అసోసియేషన్ సభ్యులు లడ్డు వేయడం పాట పాడిన సభ్యులకు లడ్డు ప్రసాద్ అన్న అందజేసి ఘనంగా సన్మానించారు.

# నేతాజీ నగర్ లో లంబోదరుడికి ఘనంగా పూజలు.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 4 సమయం న్యూస్, :** ఏకదంతా వినాయక మండపంలో గణనాథునికి ఘనంగా గురువారం పూజలు. అన్న ప్రసాదం నిర్వహించారు, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో ఏకదంతా వినాయక ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ఘనంగా పూజలు మరియు నేతాజీ నగర్ మేస్త్రి అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కార్యవర్గం గణేష్ ఏకదంతా యుత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్, మిత్ర బృందం. ఈరోజునేతాజీ నగర్ కాలనీలో మేస్త్రీల అసోసియేషన్ అన్నదాన కార్యక్రమంలో పూజలు చేశారు, నేతాజీ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కార్యవర్గం ఆధ్వర్యంలో వినాయక పూజ అన్నదాన కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య నాయకులు పూజిస్తూ గణేష్ మహారాజ్ కి జై అంటూ గణేష్ విగ్రహానికి పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేస్త్రీల సంఘం దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది కాలనీవాసులు ముఖ్య అతిథులు అతిథులు ఎందరో అభిమానులు అందరూ పూజలు చేసి అన్న ప్రసాదం స్వీకరించి జై గణేశా జై గణేశా జై గణేశా దేవా మాత దేవి పార్వతి పితామహాదేవ జై గణేశా జై గణేశా అంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. కంటెస్టెడ్ కార్పొరేటర్ మారబోయిన రవికుమార్ యాదవ్ తో పాటు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, మోహన్ చారి, సత్యమ్మ, జయ రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, రాధారాణి రెడ్డి, యువజన నాయకులు డీజే భవన్, రాజు, భేరి శ్రీనివాస్ యాదవ్, సలీం, లవణాచారి, భేరి చంద్రశేఖర్ యాదవ్, అశోక్, శ్యామ్ రావు, సాయిచంద్, కార్యవర్గం, ఆహ్వానితులు, అతిథులు మహిళాలు యువత నేతాజీ నగర్ కాలనీ వాసులు అందరూ పాల్గొని ఘనంగా పూజలు చేస్తూ మేస్త్రీ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అంకంరావు మేస్త్రి, శ్రీనివాస్ మేస్త్రి, బ్రహ్మయ్య మేస్త్రి, వెంకటేశ్వర్లు మేస్త్రి, నర్సింలు మేస్త్రి, నర్సింగరావు మేస్త్రి,రవి మేస్త్రి, మాధవరావు, మేస్త్రి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారుల పరిశీలన



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 4,(సమయం) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తేజ కన్స్ట్రక్షన్, మైత్రి హోమ్స్ సంస్థలు ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌లలో నిర్మాణాలు చేపడుతున్నాయన్న ఫిర్యాదులు హైడ్రా అధికారుల దృష్టికి చేరాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ దేవదాస్ తో కలిసి హైడ్రా అధికారులు దామరచెరువును సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు చుట్టుపక్కల సాగుతున్న నిర్మాణాలు నియమావళి ఉల్లంఘనలో ఉన్నాయా లేదా అన్న అంశంపై వారు సవివరంగా పరిశీలించారు.అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూసర్వే నిర్వహించి చెరువుకు సంబంధించిన అసలు సరిహద్దులను గుర్తించనున్నట్లు స్పష్టం చేశారు. సర్వే అనంతరం ఎఫ్‌టిఎల్ ల్యాండ్, బఫర్ జోన్‌లను ఖచ్చితంగా నిర్ధారించి, అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులను రక్షించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఎలాంటి అక్రమాలకు తావివ్వబోమని వారు పేర్కొన్నారు.హైడ్రా అధికారులు సమగ్ర సర్వే నివేదిక సిద్ధం చేసిన తరువాత సంబంధిత శాఖలకు పంపి, అక్రమాలను అరికట్టే చర్యలు తప్పక చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైడ్రా డీఈఈ అర్చన ,హైడ్రా సిఐ బాలగోపాల్, హైడ్రా ఎమ్మార్వో హరిదీప్ సింగ్ లు , మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**వెల్దుర్తి సెప్టెంబర్ 04, (సమయం న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు వి వాణిశ్రీ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం జరిగిందని ఉపాధ్యాయులు సాంబయ్య అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాణిశ్రీ 2024 జులై లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ గా ఉన్నత పాఠశాల వెల్దుర్తికి రావడం జరిగిందని, అప్పటినుండి విద్యార్థుల అభివృద్ధికి ఇంగ్లీష్ పై సబ్జెక్టుతోపాటు స్పోకెన్ ఇంగ్లీష్ కుడా శిక్షణ ఇస్తూ,విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తూ, అందరి విద్యార్థులతో పాఠశాలలో ఇంగ్లీష్ మాట్లాడే విధంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు.జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగాఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు శుభాభినందనలు తెలియజేశారు.

# మల్కాజిగిరిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్ష



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ సెప్టెంబర్ 4.:** ఈరోజు మల్కాజిగిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు తన క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది.ఎమ్మెల్యే గారు మల్కాజ్గిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి పైపులైన్ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌకూర గృహకల్పలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి ఆలోకేషన్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.కోకూర్ జనప్రియ ఆర్కేడ్ విషయానికి సంబంధించి, అవసరమైన అండర్టేకింగ్ లెటర్ ( అఫిడవిట్)ను తీసుకుని, జలమండలి ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.అలాగే, మచ్చ బొల్లారం ప్రాంతంలోని ఏడు కాలనీలకు ట్రంక్ మెయిన్ ఏర్పాటు పనులను 50:50 నిష్పత్తిలో పూర్తి చేయాలని సూచించారు. పంచశీల కాలనీలో త్రాగునీటి సరఫరా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.ఇంకా, బోర్ వెల్స్‌కు సంబంధించిన మీటర్ల అనుసంధానం కోసం జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారుల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మల్కాజ్గిరి అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను మంజూరు చేసేందుకు తాను ముమ్మరంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.

ఈ సమీక్ష సమావేశంలో జలమండలి మేనేజర్ సునీల్, డీజీఎం లు సాంబయ్య, రాజు, మేనేజర్లు మల్లికార్జున్, సృజయ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పండుగలను భక్తి భావనతో,మతసామరస్యంతో జరుపుకోవాలి

**- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు , సెప్టెంబర్ 4,(సమయం) :** పండుగలను భక్తి భావనతో,మతసామరస్యంతో జరుపుకోవాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్తకుల ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని మండపం ఏర్పాటు చేశారు. ఈ మండపాన్ని గురువారం పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి పండుగ ఏకతా, భక్తి, సత్సమాజానికి ప్రతీక అని తెలిపారు. ప్రజలందరూ కలసికట్టుగా ఈ వేడుకలను జరుపుకోవాలని, సద్భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వంగరి అశోక్, మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్కెట్ యార్డు వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేను సత్కరించారు. స్థానికులు, భక్తులు ఉత్సాహంగా గణనాథుని మండపాన్ని దర్శించుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# పేదప్రజల వరప్రదాయిని ముఖ్యమంత్రి సహాయనిధి

**- 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత**

**- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు , సెప్టెంబర్ 4,(సమయం) :** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మద్ కథాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన 2.50 లక్షల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో అహమ్మద్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజలతోపాటు నిలుస్తుందని అన్నారు. పేదవారికి ఆరోగ్య సేవలు అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అహ్మద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వర్షాలకు పాడైన రోడ్లు, ప్రభుత్వ భవనాలను గుర్తించి మరమత్తులు చేయాలి.

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.**



గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వర్షాల వల్ల గుంతలు పడ్డ రోడ్లు, ప్రభుత్వ భవనాలకు చేయవలసిన మరమ్మత్తులపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం విపత్తు నిర్వహణ కింద వరదలు,వర్షాలు దెబ్బతిన్న భవనాలు,రోడ్లకు రిపేర్లకు మంజూరు,వ్యయం వివరాలు,బ్యాలెన్స్ నిధులపై సమీక్షించారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ప్రస్తుతం 2025 వర్షాలకు గుంతలు పడిన రోడ్లను వెంటనే వాటిని గుర్తించి ప్యాచ్ వర్క్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, ప్రభుత్వ గ్రామ పంచాయతీ భవనాలు, వార్డ్ ఆఫీసర్ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఎక్కడ ఎటువంటి మరమ్మత్తులు అవసరమో గుర్తించి సంబంధిత అధికారులు వాటి ఎస్టిమేషన్స్ను పంపించాలని. ప్రైమరీ హెల్త్ సెంటర్లు, సబ్ సెంటర్ లు,ప్రైమరీ వెటర్నరీ సెంటర్ లు, ఎస్టిమేషన్ రాష్ట్రస్థాయి కార్యాలయానికి పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. నిబంధనలు,మార్గదర్శకాల ప్రకార రిపేర్ పనులను చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మహిళ శిశు సంక్షేమ అధికారిని జరినా బేగం, జిల్లా వెటర్నరీ అధికారి మధుసూదన్ గౌడ్, డిపిఓ పార్థసారథి, ఈఈ పంచాయతీరాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, దేవరకద్ర, జడ్చర్ల, భూత్పూర్ మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతలను పూడుస్తూ..ప్రయాణ చింతలను తీరుస్తూ



**హైదరాబాద్, సెప్టెంబర్ 04,( సమయం న్యూస్).:** నగర వ్యాప్తంగా వర్షకాలంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి ... ట్రాఫిక్ జామ్ లు లేకుండా, పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ఉద్దేశిత లక్ష్యాలు నెరవేర్చేదిశగా ప్రభావంతంగా సాగుతుంది. గణేష్ ప్రతిమలనిమజ్జనం గడువు సమీపిస్తున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీరోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం చేసింది.రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్‌లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు,కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.హా

కమిషనర్ ఆర్ వి కర్ణన్ మార్గదర్శనం మేరకు జీహెచ్ఎంసీ మెయిటనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను పర్యవేక్షిస్తున్నారు.సెప్టెంబర్ 4నాటికీ నగరంలో మొత్తంహా 14,050హాగుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 11,442 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 11,313 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 129 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 574 క్యాచ్ పిట్స్ రిపేర్‌లు, 328 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 12 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.

**జోన్ల వారీగా వివరాలు:** ఎల్.బి.నగర్ జోన్‌లో 2,977 గుంతలు గుర్తించగా, 2,509 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.చార్మినార్ జోన్‌లో 2,339 గుంతలు గుర్తించగా, 1,940 గుంతలను పూడ్చడం జరిగింది.హా

ఖైరతాబాద్ జోన్‌లో 1,888 గుంతలు గుర్తించగా, 1,520 గుంతలను పూడ్చడం జరిగింది.శేరిలింగంపల్లి జోన్‌లో 1,938 గుంతలు గుర్తించగా, 1,303 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.కూకట్‌పల్లి జోన్‌లో 2,074 గుంతలు గుర్తించగా, 1,837 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.సికింద్రాబాద్ జోన్‌లో 2,834 గుంతలను గుర్తించగా, 2,333 గుంతలను పూడ్చడం జరిగింది.డ్రైవ్ ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర మార్గంలో ఊరేగింపు సాఫీగా జరిగేలా, నగర ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా

రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# మూడోసారి గణపతి లడ్డు స్వాధీనం చేసుకున్న నటరాజ్ గౌడ్



**శివంపేట్ సెప్టెంబర్ 4 ( సమయం న్యూస్) :** శివ్వంపేట గౌడ సంఘం యువకుల ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు.హనుమాన్ ఆలయం వద్ద గణపతి లడ్డు ను వేలం వేశారు, 20 వేల రూపాయలకు వేలంపాటలోవరస 3 సారి కైవసం చేసుకున్న 6 రిపోర్టర్ పెద్ద గౌని నటరాజ్ గౌడ్. గౌడ సంఘం సభ్యులు యువకులు నటరాజ్ గౌడ్ ను లడ్డు మూడోసారి కైవసం చేసుకున్నందుకు ఘనంగా శాలువా తో సన్మానించారు.గౌడ సంఘం యువకులుశ్రీరాం గౌడ్, బబ్లు గౌడ్, సాయి ఈశ్వర్ గౌడ్, పవన్ గౌడ్, రాకేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు రామా గౌడ్, పోచ గౌడ్, ఈసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఉదండాపురం ప్రకాష్ గౌడ్, బాసంపల్లి నర్సింలు గౌడ్, బాసంపల్లి స్వామి గౌడ్, బాసంపల్లి రాజు గౌడ్, పత్రాల రాజు గౌడ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణ గౌడ్, కొత్తపేట నర్సింలు గౌడ్, పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యకు సోపానాలుగా ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయి..కలెక్టర్



**మెదక్ సెప్టెంబర్04( సమయం) :** గురువారం క్షేత్రస్థాయి పర్యటంలో భాగంగా జిల్లా కలెక్టర్ నర్సాపూర్ మండలం రూప్సింగ్ తాండతండాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇబ్రహీంబాద్ తాండ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అవంతిక సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మెరుగైన విద్యాబోధనకు కృషి చేయాలని ఉపాధ్యాయుని కలెక్టర్ ఆదేశించారు.. అనంతరం ఇబ్రహీంబాద్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుణాత్మక విద్యకు సోపానాలుగా ప్రభుత్వ పాఠశాలలో నిలుస్తాయని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం ఇబ్రహీంపూర్ తండాలో ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించగా 9 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని నర్సాపూర్ మండలంలో 314 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ద్వారా బిల్లులు వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు.

ఇబ్రహీంపూర్ తాండా గ్రామంలో పారిశుధ్యాన్ని పరిశీలిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల లార్వాల నిర్మూలించాలని తెలిపారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారుఅనంతరంనరసాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయం ద్వారా రెవిన్యూ సంబంధిత అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి ,పంచాయతీ సెక్రెటరీ స్వాతి ప్రియ, ఎంపీ ఓ వైద్య శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అన్నారం గ్రామంలో బాలుడు ఆత్మ హత్య

● MGM మార్చురి లో సంతాపం తెలిపిన PACS చైర్మెన్ యం. మనోజ్ గౌడ్



పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన ఎర్రనాగి శ్యామ్ -వనజ కుమారుడు (13) సాత్విక్ ను ఈరోజు ఉదయం హాస్టల్ వెళ్ళమని తల్లి తండ్రి చెప్పడం తో బాలుడు మనస్థాపంచెంది ఊరివిసుకొని మరణించాడు ఈ విషయం తెలియగానే మార్చర్ కి వెల్లి డాక్టర్ లను మరియు పర్వతగిరి ప్రవీణ్ గారితో మాట్లాడి శవ పంచ నామా త్వరగా చర్యలు తీసుకొమ్మని తెలియజేసినచైర్మెన్ యం. మనోజ్ గౌడ్ గారు మరియు రామసాని మధు క్రిష్ణ చెడుపాక ప్రభాకర్ గ్రామ ప్రముఖులు ఉన్నారు

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారం చేయండి

● తహశీల్దార్ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు.




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 04( సమయం న్యూస్).:** గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తహశీల్దార్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్ ను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు. మూసాపేట మండలంలో నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని గృహ నిర్మాణ, రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.నరసింహా రెడ్డి, ఆర్.డి.ఓ. నవీన్, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ - 108 సేవలు



**మెదక్ సెప్టెంబర్04( సమయం న్యూస్).:** జీవీకే ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ మెదక్ ఉమ్మడి జిల్లాలో 108 సేవలు ప్రభుత్వ సహకారం తో పనిచేస్తున్నాయని జిల్లాలో ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ తెలిపారు. మెదక్ జిల్లాలో 20, సిద్దిపేట జిల్లాలో 26 మరియు సంగారెడ్డి జిల్లాలో 28 అంబులెన్సు లు ఉన్నాయని, మొతంగా ఉమ్మడి జిల్లాల్లో 74 - 108 అంబులెన్సు లు నిరంతరమ్ ప్రజలకు సేవాలాందిస్తున్నాయని తెలిపారు. మొతంగా ఉమ్మడి జిల్లాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 170 మరియు అంబులెన్సు పైలట్స్ 170 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకి ఒకసారి వైద్య సేవలపట్ల మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 6 రోజులు శిక్షణ తరగతులను నిర్వహించి అంబులెన్సు సిబ్బంది యొక్క నైపుణ్యత ను మెరుగుపరిచేలా చర్యలను తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీనివాస్ మోటార్ వాహన ఇన్స్పెక్టర్ మరియు గార్ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు మరియు ట్రైనర్ శ్రీ అరుణ్ కుమార్ గారు విచ్చేసి సిబ్బందికి శిక్షణన తరగతులను నిరావహించారు. ఈ కార్యక్రమం లొ ఉమ్మడి జిల్లాలో ప్రోగ్రామ్ మనజేర్ షేక్ జాన్ షాహిద్ మాట్లాడుతూ ముఖ్యంగా మాతా శిశు మరణాలు తగ్గించేందుకు కృషి చేయాలి మరియు రోడ్డు భద్రత అవగాహనా సదస్సు 108 వాహనాల ద్వారా వైద్య సేవలు అందించే క్రమంలో ఆసుపత్రులకు తరలించే సందర్భాల్లో గర్భిణులు ప్రసవించే అవకాశం ఉందని అలాంటి సమయంలో మాతా శిశు మరణాలు జరగకుండా 108 వాహనాల టెక్నీషియన్లు అప్రమత్తంగా ఉండాలని శిక్షకులు అన్నారు. 108 సిబ్బందికి అధునాతన అత్యవసర వైద్య సహాయ పద్ధతులపై శిక్షణ, గర్భిణీలకు మరియు క్షతగాత్రులకు వారి ఇంటి నుండి ఆసుపత్రికి తరలించే క్రమంలో ఎలా వ్యవహరించాలి అన్న వైద్య పద్ధతులపై శిక్షణ, సిబ్బంది అప్రమత్తత, మెలకువలు మాతా శిశు మరణాల రేటును తగ్గిస్తాయి అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అధునాతన పద్ధతిలో శిక్షణ పొందాల్సి ఉందన్నారు. మాతా శిశు మరణాల రేటు తగ్గించటమే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమం లొ మెదక్ జిల్లాలో మనజేర్లు కే. రవి కుమార్ మరియు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# లక్ష సీడ్ బాల్స్ లక్ష్య సాధన విజయోత్సవం.



**హైదరాబాద్ సెప్టెంబర్ 04(సమయం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణ కోసం గౌరవనీయులు శ్రీ గంపా నాగేశ్వర్ రావు గారు స్థాపించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థలోని మహిళా మరియు సర్వీస్ విభాగాల సభ్యులు సంయుక్తంగా చేపట్టిన మహా యజ్ఞం, లక్ష సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. విత్తనాలను మంచి మట్టితో కలిపి సీడ్ బాల్స్‌గా తయారు చేసి, ప్రయాణంలో ఖాళీ ప్రదేశాల్లో విసరడం ద్వారా వర్షం పడినప్పుడు ఈ విత్తనాలు మొలకెత్తి చెట్లుగా పెరుగుతాయి. ఈ అవగాహనను ప్రజల్లో వ్యాప్తి చేస్తూ, తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లోని ఇంపాక్ట్ సభ్యులు ఈ సేవా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.వందలు, వేలల్లో తయారు చేసిన ఈ సీడ్ బాల్స్ ఇప్పుడు లక్ష సీడ్ బాల్స్ లక్ష్యాన్ని సఫలీకృతం చేశాయి. ఈ విజయోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ సమీపంలోని సామ్రాట్ కమర్షియల్ స్పేస్‌లో ఉన్న ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో అధికారికంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి మాధవి, నళిని, వడ్లమాని రాజేశ్వరి, తబిత దేవరపల్లి, శ్రీలత వీరవెల్లి, కలకంటి సునీత, నల్లి వేదిక మరియు ఇతర సభ్యులు సమర్థవంతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ పట్ల ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ యొక్క అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. ఈ లక్ష్య సాధన ద్వారా సమాజంలో పచ్చదనాన్ని పెంచే దిశగా ఒక ముందడుగు వేయడమే కాక, భావితరాలకు స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందించింది. ఈ మహత్తర కార్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయులు! ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ %-% పర్యావరణం కోసం, భవిష్యత్తు కోసం.

# అందెల శ్రీరాములు సరూర్ నగర్ బడా గణేష్‌ను దర్శించి ప్రత్యేక పూజలు



**ఎల్బీనగర్ సెప్టెంబర్ 04(సమయం న్యూస్) :** "వినాయక చవితి శుభ సందర్భంలో సరూర్ నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడా గణేష్ దర్శనంతో భక్తి భావాన్ని, సామాజిక సౌహార్దాన్ని పెంపొందించిన మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సామూహిక సహకార భావనలను ప్రోత్సహించే సందేశాన్ని అందించారు.



నల్గొండ జిల్లా విద్యా రంగంలో వినూత్న బోధనతో, మోటివేషన్‌తో, శిక్షణా శైలితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఉపాధ్యాయుడు నూనె సుదర్శన్. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తన కర్తవ్యమని నమ్మి, 2010లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన ఆయన, అప్పటి నుంచి నిరంతరం ఆ దిశగా కృషి చేస్తున్నారు.



# విద్యా వెలుగుల దీప్తి.. నూనె సుదర్శన్

## ఇంగ్లీష్ అంటే భయం కాదు అవకాశం

### వినూత్న బోధనతో విద్యార్థులను మొపిస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడు

### తన మోటివేషన్‌తో పిల్లల భవిష్యత్‌లో మార్పులు



**నల్గొండ, సెప్టెంబర్ 5 (సమయం ప్రతినిధి) :** నల్గొండ జిల్లా విద్యా రంగంలో అనేకమంది ఉపాధ్యాయులు విశిష్ట సేవలు అందిస్తున్నారు. వారిలో ఒకరు నూనె సుదర్శన్. ఆయన కేవలం బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఇంగ్లీష్ పట్ల ఉన్న భయాన్ని తొలగించి కొత్త దారులు చూపుతున్నారు. 2010లో ఉపాధ్యాయుడిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, నిరంతరం కొత్త బోధన పద్ధతులు, సృజనాత్మక ఆవిష్కరణలతో విద్యార్థుల మన్ననలు పొందుతున్నారు. 2018లో జిల్లా రిసోర్స్ పర్సన్‌గా ఎంపికై నల్గొండ జిల్లాలోని వందలాది ఉపాధ్యాయులకు శిక్షణలు ఇచ్చి, బోధనలో నూతన పంథాలను పరిచయం చేశారు.

## ప్రేరణాత్మక మోటివేటర్

సుదర్శన్ కేవలం ఉపాధ్యాయులకే కాదు, విద్యార్థులకు కూడా గొప్ప మోటివేటర్‌గా నిలుస్తున్నారు. ఇప్పటివరకు 50కిపైగా పాఠశాలల్లో ప్రేరణాత్మక సెషన్లు నిర్వహించి, వందలాది విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపారు. ఆయన శిక్షణ తరగతుల తర్వాత విద్యార్థులలో ఇంగ్లీష్ మాట్లాడే ధైర్యం, ఉత్సాహం పెరిగింది.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రతిభ

2023లో అప్పటి నల్లగొండ జిల్లా కలెక్టర్ కర్ణన్ చేతుల మీదుగా "జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు" అవార్డు అందుకున్నారు. అప్పటి నల్గొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నాగర్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో ఈ అవార్డు అందుకోవడం జరిగింది. దీంతో మరింత బాధ్యత తనకు పెరిగిందని బావించి ఆయన, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడంలో మరింత విశేషంగా కృషి చేస్తున్నారు. ఇటీవలే ఆయన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నలుగురు విద్యార్థులు గురుకుల సీట్లు సాధించడంతో ఆయన శిక్షణా పద్ధతులు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో చాటిచెప్పింది.

## జిల్లా రిసోర్స్ పర్సన్‌గా ప్రత్యేక సేవలు

సుదర్శన్ తన బోధనను కేవలం తన పాఠశాలకే పరిమితం చేయలేదు. ఆయన జిల్లా రిసోర్స్ పర్సన్‌గా నల్గొండ జిల్లా ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ ఇస్తున్నారు. కొత్త తరహా శిక్షణా శిబిరాలు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ ఉపాధ్యాయుల్లో కొత్త స్ఫూర్తి నింపుతున్నారు.

## ఇంగ్లీష్‌లో చురుకుదనం

"ఇంగ్లీష్ అంటే భయం" అనే మాట విద్యార్థుల్లో తరచుగా వినిపించేది. అయితే సుదర్శన్ మార్గదర్శకత్వంలో ఆ భయం గతమైంది. ఇప్పుడు అద్భుతం.





## సార్ బోధన ఫలితంగానే గురుకులంలో సీటు

సార్ మార్గదర్శకత్వంలో చదివిన విద్యార్థులు ఈ ఏడాది నలుగురం గురుకుల సీట్లను సాధించాము. అందులో నేను కూడా ఉండటం గర్వంగా ఉంది. సీటు సాధించడానికి ప్రోత్రాహించింది సుదర్శన్ సారే. మా క్లాస్‌లో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించి, మేము సాధించగలమని నమ్మకం కల్పించారు.

**- శ్రీ వర్షిణి, గురుకుల సాధించిన ఐదవ తరగతి విద్యార్థిని**




## ఇంగ్లీష్ అంటే భయం కాదు.. అవకాశమని నమ్మించాడు

విద్యార్థులు ఎక్కువగా భయపడే సబ్జెక్ట్ ఇంగ్లీష్. కానీ సుదర్శన్ సార్ బోధనతో భయం కాదు, ఈజీగా నేర్చుకోవచ్చని తెలుసుకున్నాం. ఇంగ్లిష్‌లో మాట్లాడటం చాలా కష్టం అని అనుకునేవాళ్లం, కానీ సార్ క్లాస్లు విన్న తర్వాత ఇంగ్లిష్ మాట్లాడుతున్నాం. మా లాంటి పేద పిల్లలకు ఇలాంటి సారు ఉండటం నాకు మంచిగా అనిపిస్తుంది. మేము ప్రైవేటు స్కూలు విద్యార్థులకు సమానంగా చదువుకుంటున్నాం.

**- నాగరాజు, గురుకలంలో సీటు సాధించిన ఐదవ తరగతి విద్యార్థి**









## 50కి పైగా పాఠశాలల్లో మోటివేషనల్ సెషన్స్

మంచి ఉపాధ్యాయుడే కాదు, ఒక అద్భుత మోటివేటర్ కూడా. ఇప్పటివరకు 50కు పైగా పాఠశాలల్లో మోటివేషనల్ సెషన్స్ నిర్వహించారు. ఈ సదస్సులలో విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసం పొందుతున్నారు. సుదర్శన్ సార్ క్లాస్ విన్నాక జీవితంపై కొత్త దృష్టి వచ్చింది. సుదర్శన్ ఎప్పుడూ కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తారు. ఆయన వల్ల మాకు కూడా కొత్త పద్ధతులు నేర్చుకోవడమే కాకుండా, పిల్లలను సులభంగా అర్థం చేసుకోవడంలో సహాయం అవుతుంది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపుతూ, భయాన్ని పోగొట్టి, వారిని అద్భుతమైన భవిష్యత్తు వైపు తీసుకెళ్తున్న సుదర్శన్ నిజమైన ఆదర్శ ఉపాధ్యాయుడు.

**- సి మధుసూదన్ ఉపాధ్యాయుడు, త్రిపురారం మండలం చౌళ్ల తండా పాఠశాల**



# ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్

## టికెట్లపై భారీగా పెరిగిన జీఎస్టీ





కొత్త వస్తు సేవల పన్ను రేట్లు ఇప్పుడు క్రికెట్‌పై కూడా ప్రభావం చూపనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టిక్కెట్లు ఖరీదైనవి కానున్నాయి. దీని కారణంగా, అభిమానులు మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లాలని అనుకుంటే, వారి జేబులపై మరింత భారం పడేలా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై %+మా% పెంచాలని నిర్ణయించారు. ఇందులో 12 శాతం పెరుగుదల ఉంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో చూడొచ్చు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించాలని నిర్ణయించారు. గతంలో ఇది 28 శాతం ఉండేది. దీని కారణంగా, ఐపీఎల్ టిక్కెట్లు మరింత ఖరీదైనవి కావొచ్చు. ఇది టికెట్ అభిమానుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళితే, టికెట్ కొనడానికి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో, రూ.1000 విలువైన ఐపీఎల్ టిక్కెట్లపై 28% జీఎస్టీ విధించారు. దీంతో టికెట్ మొత్తం రూ.1280 అయింది. ఇప్పుడు కొత్త రేటు ప్రకారం, ఈ టికెట్ ధర రూ.1400 అవుతుంది. అంటే, అభిమానులు రూ.120 ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రూ.500 టికెట్‌పై, ఇప్పుడు రూ.640కి బదులుగా రూ.700 చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, రూ.2000 టికెట్‌పై అభిమానులు రూ.2560కి బదులుగా రూ.2800 చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో స్టేడియంలో కనిపిస్తుంది. ఐపీఎల్ టిక్కెట్ల ధర పెరిగితే, స్టేడియంలో అభిమానుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో, పెద్ద సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించడానికి స్టేడియానికి వెళతారు. కానీ, ఇప్పుడు వారి సంఖ్య తగ్గవచ్చు. ఇది ఐపీఎల్ ప్రజాదరణను ప్రభావితం చేయవచ్చు. మరోవైపు, గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమాలపై జీఎస్టీ విధించలేదు. గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమానికి టికెట్ ధర రూ. 500 అయితే, దానిపై జీఎస్టీ ఉండదు. అంతకంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. దీంతో పాటు, బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలపై 40 శాతం జీఎస్టీ విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది.

## శిఖర్ ధావన్‌కు సమన్లు జారీ చేసిన ఈడీ



భారత జట్టు మాజీ ఓపెనర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు ??జారీ చేసింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఆయనను ప్రశ్నించడానికి పిలిచారు. నివేదికల ప్రకారం, ఈ దర్యాప్తు ధావన్ సోషల్ మీడియాలో ప్రమోట్ చేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1xబెట్ కి సంబంధించినది. ఇప్పుడు ఈ విషయంలో తన పాత్రను స్పష్టం చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శిఖర్ ధావన్‌ను దర్యాప్తులో చేరమని కోరింది. ఇటీవల, టీమిండియా మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్‌లను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. త సంవత్సరం నుంచి అనేక మంది బాలీవుడ్, సౌత్ సినీ నటులు, క్రికెటర్లు అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు దర్యాప్తులో ఉన్నారు. ఈ జాబితాలో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, హర్భజన్ సింగ్, ఊర్వశి రౌతేలా, సురేష్ రైనా ఉన్నారు. ఇప్పుడు శిఖర్ ధావన్ పేరు కూడా దీనికి జోడించారు. ఇటీవల భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్ ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. ఇప్పుడు ఈ కేసులో శిఖర్ ధావన్‌కు కూడా సమన్లు ??జారీ చేసింది. ఈ సమయంలో, ఆగస్టులో అరెస్టయిన కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లు చాలా తక్కువ సమయంలోనే రూ.2,000 కోట్లకు పైగా సంపాదించాయని ఆరోపించింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ప్రజలను మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడైన వీరేంద్ర, దుబాయ్‌లోని అతని సహచరులు వివిధ గేట్‌వేలు, ఫిన్‌టెక్ సర్వీస్ ప్రొవైడర్లను ఉపయోగించి అనేక గేమింగ్ వెబ్‌సైట్‌లను నడుపుతున్నారని, నిధులను సేకరించడానికి, వారి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిజమైన ఇ-కామర్స్ వ్యాపారాలుగా దాచిపెట్టారని కూడా అది పేర్కొంది. ఆగస్టులో సిక్కింకు చెందిన చిత్రదుర్గ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్రను ఈడీ అరెస్టు చేసింది. అక్కడ ఆయన క్యాసినో అద్దెకు తీసుకోవడానికి వెళ్లారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టం ద్వారా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించింది. అక్రమ బెట్టింగ్ కేసులో ఈడీ నిరంతరం చర్యలు తీసుకుంటోంది.

## సెమీస్‌కు జానిక్ సిన్నర్, ఒసాక



ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్, పోలాండ్ స్టార్ ఇగా స్వైటెక్, 11వ సీడ్, చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా మచోవాకు చుక్కెదురైంది. ఈ టాప్ సీడ్ ఆటగాళ్లను ఓడించిన అమెరికా స్టార్ అమాండా అనిసిమోవా, జపాన్ దిగ్గజం నవోమి ఒసాకా సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. గురువారం తెల్లవారుజామున జరిగిన క్వార్టర్ ఫైనల్లో అమెరికా స్టార్, 8వ సీడ్ అమాండా అనిసిమోవా 6-4, 6-3 తేడా ఇగా స్వైటెక్‌ను ఓడించింది. గంటా 36 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అమెరికా ప్లేయర్ అమాండా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి సెట్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. 4-4తో సమంగా ఉన్న సమయంలో అనిసిమోవా తన దూకుడు ఆటతో స్వైటెక్ సర్వీసును బ్రేక్ చేసి వరుస పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరులో 6-4తో తొలి సెట్‌ను గెలుచుకుంది. రెండో సెట్ ఆరంభంలోనూ స్వైటెక్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనిసిమోవా బలంగా పుంజుకుని వరుసగా బ్రేక్ పాయింట్స్ సాధించి 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ పరిస్థితుల్లో స్వైటెక్ సర్వీసులో ఆమె చేసిన డబుల్ ఫాల్ట్‌తో అనిసిమోవాకు మ్యాచ్ పాయింట్ లభించింది. ఈ మ్యాచ్‌లో అమాండా అనిసిమోవా ఒక ఏస్‌తో పాటు 23 విన్నర్స్ కొట్టింది. 12 అనవసర తప్పిదాలు చేసిన అమెరికా స్టార్.. 2 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 4 బ్రేక్ పాయింట్స్ సాధించింది. మరోవైపు 2 ఏస్‌లు, 13 విన్నర్స్ కొట్టిన ఇగా స్వైటెక్.. 18 అనవసర తప్పిదాలతో పాటు 3 డబుల్ ఫాల్ట్స్‌తో మూల్యం చెల్లించుకుంది. 5 బ్రేక్ పాయింట్ అవకాశాలు రాగా రెండింటిని మాత్రమే గెలుచుకుంది. ఇది కూడా ఆమె ఓటమిని శాసించింది.మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నవోమి ఒసాకా (జపాన్), 6-4, 7-6 (3) తేడాతో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 2 గంటల 4 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జపాన్ స్టార్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. తనదైన దూకుడు, పవర్‌ఫుల్ గేమ్‌తో ఒసాకా తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకుంది. ముచోవా ప్రతిఘటించినప్పటికీ ఒసాకా తన సర్వీస్ గేమ్‌లో పటిష్టంగా ఉండి తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో ఇద్దరు ప్లేయర్స్ హోరాహోరీగా తలపడ్డారు. దాంతో ఫలితం ఉత్కంఠగా మారింది. తమ సర్వీసులను నిలుపుకునేందుకు ఇద్దరు తీవ్రంగా పోరాడారు. స్కోర్ 6-6తో సమం కాగా.. టై-బ్రేక్‌కు దారి తీసింది. టై బ్రేక్‌లో ఒసాకి తన అనుభవాన్ని ఉపయోగించి 7-3తో గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో 8 ఏస్‌లు, 28 విన్నర్స్ కొట్టిన ఒసాకా 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 22 అనవసర తప్పిదాలు చేసింది. 10 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 3 గెలుచుకుంది. మరోవైపు ముచోవా 4 ఏస్‌లు, 24 విన్నర్లు కొట్టింది. 28 అనవసరం తప్పిదాలతో పాటు 5 డబుల్ ఫాల్ట్స్ చేసింది. 8 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 2 గెలుచుకుంది. ఒసాకా 71 పాయింట్స్‌తో పాటు 13 గేమ్స్ గెలవగా.. ముచోవా 64 పాయింట్స్‌తో పాటు 10 గేమ్స్ గెలిచింది. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో ఒసాకా తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్, ఇటాలియన్ స్టార్ జానిక్ సిన్నర్ 6-1, 6-4, 6-2 తేడాతో ఇటలీకే చెందిన 10వ సీడ్ లోరెంజో ముసెట్టిని ఓడించాడు. తొలి సెట్‌ను జానిక్ సిన్నర్ పూర్తి ఆధిపత్యం చెలాయించి సునాయస విజయాన్నందుకున్నాడు. రెండో సెట్‌లో లోరెంజో ప్రతిఘటించినా.. జానిక్ సిన్నర్ తన అనుభవంతో మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జానిక్ సిన్నర్ 10 ఏస్‌లు కొట్టాడు. 5 బ్రేక్ పాయింట్స్ సాధించిన అతను 28 పాయింట్స్ గెలుచుకున్నాడు. మరోవైపు 2 ఏస్‌లు మాత్రమే కొట్టిన లోరెంజో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా గెలవలేదు. శనివారం జరిగే సెమీఫైనల్లో జానిక్ సిన్నర్.. కెనడా ప్లేయర్ ఫెలిక్స్ అగర్‌తో తలపడుతాడు.

## సౌత్ జోన్ ఛాంపియన్స్ తమిళనాడు



హార్ట్‌ఫుల్‌నెస్ గోపిచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా జరుగుతున్న యోనెక్స్ సన్‌రైజ్ 79వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్స్ - 2025లో తెలుగు రాష్ట్రాలు మెరిశాయి. అందులో భాగంగా తమిళనాడు ఆటగాళ్లు సీనియర్స్ పురుషుల విభాగంలో విజేతలుగా నిలిచారు. జూనియర్స్ బాలికలు రన్నరప్, బాలురు మూడో స్థానం సాధించారు. సీనియర్స్ మహిళల విభాగంలో మూడో స్థానం దక్కించుకున్నారు. కేరళ ఆటగాళ్లు జూనియర్స్ బాలురు, బాలికల విభాగాల్లో మూడో స్థానాలు సంపాదించారు. టీమ్ ఈవెంట్లతో ముగిసిన ఈ పోటీలు, సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు జరిగే ఇండివిద్యువల్ ఛాంపియన్‌షిప్తో మరింత రసవత్తరంగా కొనసాగనున్నాయి. గెలిచిన క్రీడాకారులకు నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ వారికి బహుమతులను అందజేశారు.

## అమిత్ మిశ్రా అన్ని ఫార్మాట్లకు రిటైర్



లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను 2017లో ఇంగ్లాండ్‌తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 42 ఏళ్ల మిశ్రా 2003లో బంగ్లాదేశ్‌లో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు.మిశ్రా భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు.ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్‌లో తన రిటైర్మెంట్ ప్రకటనను పోస్ట్ చేశాడు. సోషల్ మీడియా పోస్ట్‌లో "క్రికెట్‌లో నా ఈ 25 సంవత్సరాలు చిరస్మరణీయమైనవి. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, నా సహచరులు, నా కుటుంబ సభ్యులకు నేను చాలా కృతజ్ఞుడను" అంటూ చెప్పుకొచ్చాడు. "నేను ఎప్పుడు, ఎక్కడ ఆడినా ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చిన అభిమానుల ప్రేమ, మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. క్రికెట్ నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతి క్షణం నా జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది" అని ఆయన అన్నారు. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. ఐపీఎల్‌లో వివిధ జట్లకు ఆడుతూ అతను మూడు హ్యాట్రిక్‌లు సాధించాడు. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మరియు 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్. 'నా 25 ఏళ్ల క్రికెట్ జీవితం చిరస్మరణీయం. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేష అధికారులు, సహాయక సిబ్బంది, నా సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నేను ఎక్కడ, ఎప్పుడు ఆడినా మద్దతు ఇచ్చి, ప్రేమ చూపిన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. వారి వల్లే నా క్రికెట్ ప్రయాణం మరింత చిరస్మరణీయమైంది. క్రికెట్ నాకు లెక్కలేనన్ని మధుర జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో నేను గడిపిన ప్రతి క్షణం జీవితాంతం గుర్తుంచుకునే మధుర జ్ఞాపకమే.'అని ఓ వార్త సంస్థతో అమిత్ మిశ్రా అన్నారు. అమిత్ మిశ్రా.. 2003లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే ట్రై సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 2008లో ఆస్ట్రేలియాతో మోహాలీ వేదికగా జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అమిత్ మిశ్రా.. 2010లో జింబాబ్వేతో తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. 2013లో జింబాబ్వేతో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో 18 వికెట్లు పడగొట్టి జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను అమిత్ మిశ్రా సమం చేశాడు. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన 2014 టీ20 ప్రపంచకప్ ఆడిన మిశ్రా 10 వికెట్లు తీసాడు. ఈ టోర్నీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది.2017లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మిశ్రా.. ఐపీఎల్‌తో దేశవాళీ క్రికెట్‌లో కొనసాగాడు. ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌ను 2024లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున రాజస్థాన్ రాయల్స్‌తో ఆడాడు. ఈ ఏడాది టోర్నీకి దూరంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో 162 మ్యాచ్‌లు ఆడిన మిశ్రా 23.82 సగటు, 7.37 ఎకానమీతో 174 వికెట్ల పడగొట్టాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఏడో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే మూడు హ్యాట్రిక్స్ తీసిన ఏకైక బౌలర్ అమిత్ మిశ్రానే కావడం విశేషం.2008లో ఢిల్లీ డేర్ డేవిల్స్ తరఫున తొలి హ్యాట్రిక్ సాధించిన అమిత్ మిశ్రా, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున 2013లో హ్యాట్రిక్ వికెట్ తీసాడు. కోచ్‌గా, కామెంటేటర్‌గా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాలని అమిత్ మిశ్రా భావిస్తున్నాడు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌తో ప్రేక్షకులతో టచ్‌లో ఉండాలని నిర్ణయించుకున్నాడు.



# పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి


## గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్



అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్ల ఊరుకోరు, వీళ్ల ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ- చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు-గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు-ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శకత్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉంటు-ందనే అంచనాలున్నాయి.

## ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయి-న్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.



# పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

## విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామీనన్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్వీని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు. కేరళ యువతి, దిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది.



# అమెజాన్ ప్రైమ్‌లో 11 నుంచి కూలీ

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ముఖ్యంగా రజనీ, నాగార్జున, సౌబిన్ షాహిర్‌ల నటన, లోకేశ్ టేకింగ్ మెప్పించింది. ఈ క్రమంలో 'కూలీ' మూవీ ఓటీటీ- ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో సెప్టెంబరు 11వ తేదీ నుంచి 'కూలీ' చిత్రం ఓటీ-టీ-లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ అమెజాన్ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే.. కింగ్‌పిన్ లాజిస్టిక్స్ అధినేత సైమన్ (నాగార్జు) శక్తిమంతమైన డాన్. ప్రభుత్వం నుంచి వైజాగ్ పోర్టును 99ఏళ్లకు లీజుకు తీసుకుని అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటాడు. అక్కడ ప్రతి దాన్ని నియంత్రించే వ్యక్తి దయాల్ (సౌబిన్ షాహిర్). సైమన్‌కు అతను నమ్మిన బంటు-. పోర్టులో జరిగే వ్యవహారాన్ని ఎవరు బయట పెట్టాలని చూసినా.. వాళ్లని వెతికి పట్టు-కుని అక్కడిక్కడే ప్రాణం తీసేస్తుంటాడు. అలా అంతం చేసిన వారి శవాల్ని సాక్ష్యాధారాల్లేకుండా మాయం చేయడం సైమన్ ముఠాకు ఓ సవాల్‌గా మారుతుంది. సరిగ్గా అప్పుడే రాజశేఖర్ (సత్యరాజ్) కనిపెట్టిన మొబైల్ క్రిమేటర్ కుర్చీ గురించి తెలుస్తుంది. దాని ప్రత్యేకత గురించి తెలుసుకున్న సైమన్.. తన నేరాల్ని కప్పిపుచ్చేందుకు రాజశేఖర్‌ను తనతో కలిసి పని చేయమని కోరతాడు. లేదంటే అతని ముగ్గురు కూతుర్లను చంపేస్తానని బెదిరిస్తాడు. దీంతో తప్పక ఆ పని చేసేందుకు కూతురు ప్రీతి (శ్రుతిహాసన్)తో కలిసి రంగంలోకి దిగుతాడు. కానీ, అంతలోనే అనూహ్యంగా రాజశేఖర్ హత్యకు గురవుతాడు. దీంతో ఆ హత్యకు కారణమైన వాళ్లను వెదికి పట్టుకోవడంలో కథ ఆసక్తికగా మారుతుంది.






# అల్లరి నరేశ్ ..ఆల్కహాల్ టీజర్ విడుదల

అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్‌ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు- కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా ఏర్పాట్లు

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- సిపి, కలెక్టర్, కమీషనర్ లతో కలిసి
- నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేయర్...



**వరంగల్ సెప్టెంబర్04(: సమయం న్యూస్).:** బల్దియా పరిధి లో నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సిటీ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,

జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ప్రాంతాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశాల నేపధ్యంలో గ్రేటర్ వరంగల్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిడబ్ల్యు ఎంసి ఆధ్వర్యంలో సుమారు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో గణేష్ నిమజ్జనం ప్రాంతాల వద్ద ఏర్పాట్లయిన సివిల్ పనులు, ఎలక్ట్రికల్ లైటింగ్, మత్స్య శాఖ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి ద్వారా నిర్వహించే ఏర్పాట్లకు ఖర్చు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. అన్ని నిమజ్జనం ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బల్దియాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నగరంలోని 20 ప్రధాన చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం 32 క్రేన్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా మంత్రి వర్యుల సహకారం తో జి డబ్ల్యు ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేశారమని, నగరమంతా శోభాయ మానంగా నిమజ్జనం వేడుకలకు ముస్తాబు కావడం జరిగిందని, సుమారుగా 6 వేలకు పైగా విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిన్న వడ్డపల్లి చెరువు వద్ద నుండి నిమజ్జనం ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా బసవరాజు కుమార్, కావేటి కవిత అన్ని డివిజన్ల కార్పొరేటర్ల, అధికారుల సహకారంతో నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నోడల్ ఆఫీసర్లను, సూపర్వైజింగ్ అధికారులను నియమించడం జరిగిందని, బల్దియా ఆధ్వర్యంలో అన్ని చెరువులలో ఇప్పటికే పూడికతీత చేశామన్నారు. తగినంత లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, ఇంధనం, ఏర్పాట్లు చేయడంతో పాటు ఎప్పటికపుడు పారిశుధ్యం జరిగేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగింది. జిల్లా మంత్రి వర్యుల శ్రీమతి కొండ సురేఖ గారి సహకారం తో జి డబ్ల్యు ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేయడం జరిగింది. సిటీ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఏడు వేలకు పైగా పెద్ద, చిన్న విగ్రహాలు కలిపి మొత్తంగా 15 వేల విగ్రహాలు నిమజ్జనం జరగనున్నాయని, సుమారు 2000 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తారని, పోలీస్ కమిషనరేట్ పరిధిలో 15 చెరువులలో నిమజ్జనం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగిందని, నేటి నుండి (శుక్రవారం) ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు అన్నానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ఏడు క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట లోని గురజాల చెరువు, పర్వతగిరి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే నేపథ్యంలో షిఫ్టులవారీగా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భక్తుల సహాయం కొరకు ప్రతి షిఫ్టులో 30 మంది ఉండేలా నియమించామని, జిల్లావ్యాప్తంగా 71 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి చెరువుకు ప్రత్యేక, నోడల్ అధికారులను షిఫ్టులవారీగా నియమించామని, జి డబ్ల్యు ఎం సి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు,, ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు, ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం. కలెక్టర్ మేయర్, కమిషనర్ లు ఉర్సు చెరువు, కట్టమల్లన్న చెరువులను వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

ఇట్టి కార్యక్రమం లో ఏసీపీ శుభం, కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత,

మరుపల్ల రవి, సి ఎం హెచ్ ఓ డా రాజారెడ్డి, సిపి రవీందర్, డిసి సమ్మయ్య, ఈ ఈ సంతోష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



**కొడంగల్, సెప్టెంబర్,04(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ కు మెడికల్ కళాశాల కు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రస్తుతం 50 సీట్లతో తరగతులు తాండూర్ లో ప్రారంభమవుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సీట్ల కేటాయింపు ప్రారంభ కావడంతో కళాశాల వైద్యులకు, సిబ్బంది కోసం గురువారం కొడంగల్ లో భవనాలను పరిశీలించారు

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ రజాక్ ఖాన్ తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తో మెడికల్ కళాశాల మంజూరు అయిందన్నారు. అనంతరం కొడంగల్ లో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. నూతన భవనం పూర్తయ్యే వరకు కళాశాల తరగతులు తాండూర్ లో కొనసాగుతాయన్నారు. కళాశాల వైద్యులు, సిబ్బంది కొడంగల్లోనే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కృష్ణం రాజు, ఆసిఫ్ ఖాన్, ఎండీ.ముస్తాక్, వైద్యులు సాకేత్, శ్రావణి, పూజ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ జిల్లాకు 5 జాతీయ లరహదారుల మహా 'భారత మాల ఎక్స్ప్రెస్.

**న్యూ డిల్లీ సెప్టెంబర్04 ( సమయం న్యూస్). :** కాకతీయుల రాజధాని, ఏకశిలానగరం, ఓరుగల్లు ఇప్పుడు జాతీయ రహదారుల వలయంతో కొత్త హంగును సంతరించుకోబోతోంది. ఐదు ప్రధాన జాతీయ రహదారుల అనుసంధానం, భారత్‌మాల ప్రాజెక్ట్ విస్తరణ, మామునూర్ విమానాశ్రయం– ఇవన్నీ కలిసి వరంగల్‌కు అపూర్వమైన అవకాశాల వేదికను ఏర్పాటు చేస్తున్నాయి. ర కేంద్రం జాతీయ రహదారులను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు పూ–ర్తయ్యాక వరంగల్ దేశంలోని ప్రధాన నగరాల సరసన నిలుస్తుందని వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారుల విస్తరణతో నగర వృద్ధి

గ్రేటర్ వరంగల్ ఐదు జాతీయ రహదారుల ద్వారా ఖమ్మం, సిద్దిపేట, కరీంనగర్, హైదరాబాద్, భూపాలపట్నం, మంచిర్యాల, సూర్యాపేటలతో అనుసంధానం కానుంది. దీని వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, వాణిజ్య–పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడనుంది. మామునూర్ విమానాశ్రయానికి ఊపిరివరంగల్ మామునూర్ విమానాశ్రయం సేవలు ప్రారంభమైతే ఖమ్మం, సూర్యాపేట, జనగామ, కరీంనగర్, సిద్దిపేట, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల వాసులకు హైదరాబాదుపై ఆధారపడాల్సిన అవసరం తగ్గిపోతుంది. కొత్త రహదారి మార్గాలు, ఎయిర్‌పోర్టు కలిసివస్తే ఈ ప్రాంతం రవాణా హబ్‌గా మారనుంది. ప్రధాన రహదారుల వివరాలు

765డీజీ (ఎల్కతుర్తి – సిద్దిపేట, 63.44 కి.మీ):

రూ.578.85 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు 82% పనులు పూర్తి చేశారు.

వరంగల్ – కరీంనగర్ (ఎన్‌హెచ్ 563, 68.05 కి.మీ):

రూ.2,400 కోట్లు కేటాయించగా, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

ఎన్‌హెచ్ 353సి (గూడెప్పాడు – చెల్పూర్, 41.33 కి.మీ):

రూ.536 కోట్లు మంజూరై, పరకాల, భూపాలపల్లి బైపాస్ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

వరంగల్ %%ఖమ్మం (ఎన్‌హెచ్ 563, 106 కి.మీ విస్తరణ):పున్నేలు క్రాస్ రోడ్డునుంచి ఖమ్మం వరకు రెండు వరుసలుగా విస్తరించేందుకు %ణా=% రూపొందించారు. భారత్‌మాల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ (నాగపూర్ %–% విజయవాడ ఎక్స్‌ప్రెస్ హైవే):నాగపూర్, వరంగల్, విజయవాడను కలుపుతూ ఢిల్లీ వరకు సాగే ఈ మార్గం సమయాన్ని గణనీయంగా ఆదా చేస్తుంది.

 వరంగల్‌కు మహర్దశ రవాణా, పరిశ్రమలు, వాణిజ్యం, రియల్ ఎస్టేట్, ఐటీ రంగం %–% అన్నింటికీ వరంగల్ భవిష్యత్ వేదికగా మారబోతోంది. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యాక, వరంగల్ తెలంగాణలో రెండో అతిపెద్ద వృద్ధి నగరంగా నిలవడం ఖాయం.

# పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన
- చర్యల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**పెద్దపల్లి, సెప్టెంబర్-04:( సమయం న్యూస్) :** పాఠశాలలో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాలలో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యా శాఖలో ఇటీవల వచ్చిన పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత రాకుండా మండల పరిధిలో అవసరమైన చోట అడ్జెస్ట్ మెంట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సింగల్ టీచర్ స్కూల్ సంఖ్య తగ్గించాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట హెల్పర్ ల ఏర్పాటు అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ అందించి బోధన విధానం మెరుగయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో సబ్జెక్టు వారిగా సిలబస్ డిస్కస్ చేయాలని, పిల్లలు అధికంగా భాగస్వామ్యం అయ్యేలా బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ నరేందర్, ఎస్ ఓ లు షేక్ ,మల్లేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సింగరేణి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో
- సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్-04 సెప్టెంబర్ 04( సమయం న్యూస్).:** సింగరేణి మైనింగ్ సంబంధించి పెండింగ్ భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో సింగరేణి ఆర్ జి 2 ఓపెన్ కాస్ట్ మైనింగ్ కోసం 86 ఎకరాలు సేకరించాల్సి ఉండగా 76 ఎకరాలకు అవార్డు పాస్ చేయడం జరిగిందని, మిగిలిన 10 ఎకరాలకు 10 రోజులలో అవార్డు పాస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్జి 3 సంబంధించి లద్నాపూర్ గ్రామంలో పోచమ్మ ఆలయ పనులు సెప్టెంబర్ 10 నాటికి పూర్తి చేయాలని అన్నారు. ఆర్జి 2 పరిధిలో పెద్దంపేట గ్రామంలో ఎకరం భూమికి పరిహారం, అందులో ఉన్న నిర్మాణాలకు సైతం పరిహారం ఆదేలా చూడాలని అన్నారు. ఆర్జి 1 పరిధిలో సుందిళ్ల గ్రామంలో సింగరేణి లీజ్ భూమి ఉన్న రైతులకు పరిహారం త్వరగా రిలీజ్ చేయించాలని అన్నారు . ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2,ఆర్జి 3 మేనేజర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి 'చేప'..




తెలంగాణ ఏసీబీ అధికారులు మరో అవినీతి అధికారిని వల వేసి పట్టుకున్నారు.. నల్లగొండ జిల్లా మత్స్య శాఖ అధికారి చరిత రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీలో కొత్త సభ్యుల పేర్ల నమోదు కోసం ఆమె లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది..

# దెబ్బతిన్న రహదారులు తక్షణమే మరమ్మత్తులు చేయండి.



**భూపాల పల్లి సెప్టెంబర్04( సమయం న్యూస్).:** వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో వేగంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప గిరి కొండలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం సెప్టెంబర్04(సమయం న్యూస్).:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలంలోని ప్రతాపగిరి కొండలను ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బృందంతో కలిసి సుమారు 6 కిలోమీటర్లు నడిచి కొండ చివరి ప్రాంతాల వరకు వెళ్లి.పరిశీలించారు. ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి అవకాశాలు, సహజ సంపదల సంరక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. కొండ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అటవీ శాఖ ఇతర శాఖల అధికారు లతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతుల ఏర్పాటుపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రకృతి సంపదను కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రతాపగిరి కొండలను జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రముగా మార్చేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# డ్రైన్ లలో చెత్త తొలగింపు చేపట్టాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- నగరంలో పలు డివిజన్ లలో క్షేత్ర స్థాయి తనిఖీలు.



**వరంగల్ సెప్టెంబర్ 04( సమయం న్యూస్). :** డ్రైన్ లలో చెత్త తొలగింపు ప్రక్రియ చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా పరిధి లోని 41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీల తో పాటు 7 వ డివిజన్ లో డ్రైన్ లు నాలా ల స్థితి గతులను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూనా గమయ్య గుడి ప్రాంతంలో పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో అధికారులు సానిటేషన్ తనిఖీలు రెగ్యులర్ గా చేపట్టాలని సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు ఐన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవి కుమార్ డి ఈ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఘనంగా గురుపూజోత్సవం



**ఆదిలాబాద్ సెప్టెంబర్04( సమయం న్యూస్):** సెప్టెంబర్ 5 న నిర్వహించే గురుపూజోత్సవం సందర్భంగా ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ గురుపూజోత్సవం, ఉపాధ్యాయ పుర స్కార ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖాధికారి, ఖుష్బూ గుప్తా,

డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, ట్రైనీ కలెక్టర్ సలోని తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనగావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. అనంతరం సంఘ నాయకులు , పలువురు ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీచర్స్ డే వేడుకలను ఒక రోజు ముందుగానే నిర్వహించుకోవడం జరుగుతున్నదని అన్నారు. ఉపాధ్యాయుల పాత్ర కీలకం అనేది నిజం, ఎందుకంటే ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును రూపొందించడంలో, వారి వ్యక్తిగత అభివృద్ధికి, మంచి పౌరులుగా ఎదగడానికి మార్గదర్శ కులుగా వ్యవహరిస్తారన్నారు . దేశాభివృద్ధి లోనూ వారి పాత్ర ఎంతో ముఖ్యమైనదని, భారతదేశంలో సెప్టెంబర్ 5 న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులర్పిస్తూ, ఉపాధ్యాయుల నిస్వార్థ సేవను గుర్తించడానికి జరుపుకుంటారన్నారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతభవిష్యత్తును తీర్చిదిద్దడంఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల వ్యక్తిత్వాలను, విలువలను రూపొందించి, వారిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతారని, ప్రేరణ , మార్గదర్శకత్వం: ఉపాధ్యాయులు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి, వారి కలలను సాకారం చేసుకునేలా ప్రోత్సహిస్తారుని అన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం నిస్వార్థ కృషిని గుర్తించి, వారిని గౌరవించడమే ఈ టీచర్స్ డే ఉద్దేశమన్నారు టీచర్స్ డే అనేది భారత మాజీ రాష్ట్రపతి గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజుతో సమానంగా ఉంటుందని, విద్యార్థులు పుట్టినరోజు జరుపుకోవాలని కోరినప్పుడు, విద్యార్థులందరూ తమకు ఒక రోజు కేటాయించి, ఆ రోజును ఉపాధ్యాయుల కోసం జరుపుకోవాలని రాధాకృష్ణన్ సూచించారు. అప్పటి నుంచి సెప్టెంబర్ 5 న టీచర్స్ డేను జరుపుకుంటున్నారని తెలిపారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటేనే ఉపాధ్యాయులుగా వస్తారని, ఉపాద్యాయ దినోత్సవానికి ఉన్న ప్రాముఖ్యత మరేదానితో పోల్చడానికి లేదన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువులకే ప్రాధాన్యత అనారు. విద్యా సంస్థల్లో బాలికలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు .జిల్లాలో అన్ని మండలాల నుండి ఎన్నికైన ఉత్తమ ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని, విద్యార్థులను తీర్చిదిద్దడం లో ప్రధాన పాత్ర పోషించి, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని కోరారు. ఐటిడిఎ పిఓ, ఇంచార్జి DEO మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి వారిని ముందుకు నడిపించాలని ,ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విశిష్టమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# యుద్ధప్రాతిపాదిక కొత్త ఎస్టీపీల నిర్మాణం పనులు ప్రారంభించాలి

## జల మండలి ఎం డి అశోక్ రెడ్డి





**హైదరాబాద్ సెప్టెంబర్ 04( సమయం న్యూస్) :** దసరాలోపు కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల(ఎస్టీపీల) నిర్మాణ పనులు ప్రారంభించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల నిర్మాణంపై గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ.3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. రెండు ప్యాకేజీ - 2 కింద నిర్మించనున్న 39 ఎస్టీపీల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. భూవివాదాలు లేకుండా భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి ప్లాన్లను వెంటనే ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత స్థానిక కలెక్టర్ లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయమని ఎస్టేట్ ఆఫీసర్ కు సూచించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత ఎస్టీపీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతంలో భూమిని గుర్తించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే స్థలాభావం వద్ద తక్కువ స్థలంలో ఎక్కువ సామర్థ్యం నిర్మించే అవకాశాలను అవకాశాలను అధ్యనం చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని అన్వేషించాలని అధికారులను ఎండీ కోరారు. పనులు మొదలు పెట్టిన మొదలు తుదివరకు ఎస్టీపీ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించిన టైం లైన్లను నమోదు చేసి సమర్పించమని అధికారులను ఆదేశించారు. అలాగే వీలైనంత త్వరగా సాయిల్ టెస్టులను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు పద్మజ, సుజాత, వాస సత్యనారాయణ, ఈవో విజయ కుమారి, జీఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్టీపీ ప్రాజెక్టు స్వరూపం:

మొత్తం ఎస్టీపీల సంఖ్య: 39

మొత్తం సామర్థ్యం: 972 ఎమ్మెల్డీలు

వ్యయం రూ.3,849.10 కోట్లు

ఎస్టీపీల నిర్మాణ ప్రాంతం.. సామర్థ్యాలు:

మొత్తం 39 ఎస్టీపీలు అమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉప్పేబావి, బాచుగూడ, తిమక్క చెరువు, గాంధీ గూడెం, పీర్జాదిగూడ, నాగారం, నర్సింగ్ (ఓఆర్ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్‌షాహ్‌కోట, ఫతే నగర్, చిత్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్‌పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాలలో నిర్మాణం.

ప్యాకేజీ%-:మొత్తం ఎస్టీపీల సంఖ్య: 16

మొత్తం సామర్థ్యం: 493.50 ఎమ్మెల్డిలు

వ్యయం రూ.1878.55 కోట్లు

ప్యాకేజీ%-:%మొత్తం ఎస్టీపీల సంఖ్య: 22

మొత్తం సామర్థ్యం: 471.50ఎమ్మెల్డిలు

వ్యయం రూ.1906.44 కోట్లు

మరో ఎస్టీపీ పిపీపీ మోడ్ (పటేల్ చెరువు):

వ్యయం రూ.64.11 కోట్లు

మొత్తం ఎస్టీపీల సంఖ్య: 1

మొత్తం సామర్థ్యం:7 ఎమ్మెల్డిలు

# టీచింగ్ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి.

## జిల్లా కలెక్టర్



**సూర్యాపేట సెప్టెంబర్04(సమయం న్యూస్).:** టీచింగ్ హాస్పిటల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురు వారం ఆయన సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అనుసంధానంగా జి జి హెచ్ ఆవరణలో నిర్మాణం అవుతున్న టీచింగ్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏమేమి పనులు పెండింగ్ ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులను అడగగా ఒక ఫ్లోర్ స్లాబ్ వేయాలని, ఎలక్ట్రిసిటి పనులు, మెడికల్ ఆక్సిజన్ గ్యాస్ పైప్ లైన్, రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపినారు. వాటిని ఎక్కువ మందిని సిబ్బంది ని ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు .ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు జి జి హెచ్ సూపరిటీడెంట్ శ్రావణ్ కుమార్,ఆర్ ఎం ఓ జనార్ధన్,సాయి నాథ్ రెడ్డి,ఏ ఈ లు లోహిత్, మనోజ్, అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.